# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

- జిల్లా సహకార అధికారి -జి.గంగాధర్
- సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
- ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి





**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్ 19 :** ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసీఎస్ ల ద్వారా ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహసీల్దార్లకు అందజేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు పై అదనంగా రూ. 500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ. టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ ను పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న వడ్లు తడిస్తే రంగు మారుతాయని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి. ఆసీఫ్ అన్వర్, టి. వెంకటేశ్వర్లు, ఎఫ్సిఐ టెక్నీకల్ అసిస్టెంట్ రాంచందర్, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# నవభూమి జిల్లా అనుబంధం

20 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## క్రీడలు శరీరానికి మానసిక

# ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**పాల్వంచ టౌన్ అక్టోబర్ 19 నవభూమి ప్రతినిది ,:** క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసానిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. శనివారం మండల పరిధి లోని కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని జోనల్ స్థాయి క్రీడా పోటీలకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ తో పాల్గొన్న అయన ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ప్రకటించిడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి, ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యతోపాటు, క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పై చదువులకు సీట్లు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఎటువంటి చిన్న ప్రమాదాలు కూడా జరగకుండా జాగ్రత్త వహిస్తూ, క్రీడలు పూర్తి చేసినందుకు అందరిని అభినందించారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి నగదు రూపంలో ప్రోత్సాహాలు ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం మారుమూల ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించాలంటే ఆటలు ముఖ్యమన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పిడి, పిఈటి లు, కోచ్ లు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా కృషి చేయాలన్నారు. ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి, అందులో నైపుణ్యత పొంది, గిరిజన విద్యా సంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం వినూత్న కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి డివిజన్ స్థాయి క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులను జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో ఎంపిక చేసామని, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాల నుంచి ఎనిమిది క్రీడాంశాలలో 800 మంది పాల్గొనగా 240 మంది రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వచ్చే నెలలో జరిగే స్టేట్ లెవెల్ క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, అన్ని ఈవెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఒలంపిక్ క్రీడలలో పాల్గొనే విధంగా అర్హత సాధించి, తల్లిదండ్రులకు, టీచర్లకు, ఐటీడీఏకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ ఈ ఆటలు పోటీలు నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ కృషి ఎంతో ఉందన్నారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, అనురాధ, చంద్రమోహన్, సత్యవతి, ఎస్ ఓ గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట నారాయణ, పాఠశాల హెచ్ఎం ఎల్ రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నెహ్రూ, సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, వెంకన్న, మోతిలాల్, ఎస్ రామారావు, రాంబాబు, ప్రత్యూష, శిరోమణి, నాగమణి, స్థానిక పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రైస్తవ అవసరాలను ప్రభుత్వం గుర్తించాలి





**పెనుబల్లి, నవభూమి,అక్టోబర్ 19 :** క్రైస్తవ అవసరాలను ప్రభుత్వం గుర్తించి క్రైస్తవ సమాజాన్ని ఆదుకోవాలని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలో కొండ్రుపాడు గ్రామంలో శనివారం మిస్పా ప్రార్థన మందిరం నందు పాస్టర్ మేషక్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే మండలాలలో స్మశాన వాటికలు ఏర్పాటు, కమ్యూనిటీ హాల్స్, పాస్టర్లకు గౌరవ వేతనం, మందిర నిర్మాణం కొరకు సహాయము చేయాలని కోరారు.క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ప్రభుత్వమును కోరారు. క్రైస్తవ సమాజం పట్ల ఏఐసీసీ రాష్ట్ర నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.మండల అధ్యక్షులుగా బ్రదర్ కోట దేవదానం, ఉపాధ్యక్షులు తాళ్ళ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చాట్ల నాగేశ్వరావు,సహాయ కార్యదర్శి మోటం జాన్ పాల్, కోశాధికారి పద్దం ఐజాక్, గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మేషక్,దాసరి నతానీయేలు కార్యవర్గ సభ్యులు దేగల జయరాజ్, దుంపల దానియల్ పాల్, గౌరవ సలహాదారులు ఎం రాబర్ట్ విల్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు, బ్రదర్ తెళ్లురి సంజీవరావు, పి డి దాసు,నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు,జాన్ పరం జ్యోతి,సుందర రాజు,జీవన్ కుమార్, పలువురు సేవకులు పాల్గొన్నారు.

# హైలేవల్‌కు వంతెనకు టెండర్లు ఖరారు చేయాలి

**గార్ల, నవభూమి, అక్టోబర్ 19 :** గార్ల పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణానికి టెండర్లు ఖరారు చేయాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ కార్య దర్శి కనకరావుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం కనకరావును గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తో మర్యాదపూర్వకంగా కలిసి కలిసి అందించిన వినతిపత్రం ప్రతులను స్థానిక విలేఖరులకు అందించారు. పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 15 కోట్ల రూపాయలు మంజూరైన ప్రభుత్వ ఉత్తర్వులు లేకపోవటంతో టెండర్లు ఖరారు చేయకపోవడం వల్ల వంతెన నిర్మాణపు పనులు నిలిచి పోయాయన్నారు. పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు టెండర్లు ఖరారు చేసి వంతెన నిర్మాణపు పనులు ప్రారంభించాలని కనకయ్య ఆ వినతి పత్రం కోరారు. దీంతో స్పందించిన పంచాయతీ రాజ్ కార్య దర్శి కనకరావు వెంటనే టెండర్లు ఖరారు చేసి ఇంకా అదనంగా నిధులు విడుదల చేస్తామని హామీనిచ్చారని ఎమ్మెల్యే కనకయ్య, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు.



# ఐద్వా బహిరంగ సభను జయప్రదం చేయండి

◆ ఐద్వా రాష్ట్ర రాష్ట్రఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ




**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి,:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా అక్టోబర్ 21వ తేదీన కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న మహిళా ప్రదర్శన, బహిరంగసభను జయప్రదం చేయాలని ప్రదర్శన, బహిరంగ సభకు మహిళల అధిక సంఖ్యలో హాజరు కావాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ విజ్ఞప్తి చేశారు. శనివారం యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో సరళ మాట్లాడుతూ 21వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1 గంటకు కొత్తగూడెం పాత బస్ డిపో ప్రాంతం నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం 2గంటలకు సూర్యాప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నందు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. అలాగే ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, జాతీయ అధ్యక్షురాలు పి.కె. శ్రీమతి, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ వ్నిడియం బాబురావు, ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి, జాతీయ ఉపాధ్యక్షురాలు సుధా సుందర్ రామన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టీ జ్యోతి తదితరులు పాల్గొంటారని బుగ్గవీటి సరళ తెలిపారు.. మహిళలపై హింస, అత్యాచారాలు వేధింపులకు వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు నిర్వహిస్తుదని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళలను మధ్యయుగాలు నాటికి నడిపించాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మహిళల స్వేచ్ఛ ,సమానత్వం విషయాలలో మత భావజాలం ఆధారంగా నియంత్రించడం కోసం ఆర్ఎస్ఎస్ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధిని, సమానత్వాన్ని అడ్డుకోవడం కోసం రాజ్యాంగంలో పేర్కొనబడిన మహిళ హక్కులకు విఘాతం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని వాటికి వ్యతిరేకంగా ఐద్వా పోరాడుతుందని తెలిపారు. కుటుంబ ఆదాయాల్లో అత్యధిక భాగం విద్యా, వైద్యానికి ఖర్చవుతున్నాయని దీన్ని నియంత్రించాలంటే ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్యా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఐద్వా, పోరాడుతుందని తెలిపారు. మద్యాన్ని ప్రభుత్వాలు ఆధాయ మార్గంగా ఎంచుకున్నాయని దాని ఫలితంగా అనేక కుటుంబాలు ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేయటంలో మద్యం కీలక పాత్ర పోషిస్తుందని మద్యపాన నియంత్రణ చేపట్టడం ద్వారా కుటుంబ వ్యవస్థను నిలబెట్టడంతో పాటు పేదల్లో ఆర్థిక ప్రగతిని సాధించడానికి ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలనిడిమాండ్ చేశారు. మార్కెట్ వ్యవస్థను కార్పొరేట్ శక్తులు చేతుల్లో పెట్టిన దాని ఫలితంగా నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు డ్రగ్స్ పై సరైన నియంత్రణ చేయని కారణంగా యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఫలితంగా కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, మత్తు పదార్థాల వాడకం కూడా ప్రధానమైన సమస్యగా ఉందని వాటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలపై చర్చించి పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. మత్తు పదార్థాలు, మద్యం నియంత్రణ తదితర సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు కార్యచరణ ఉంటుందని బుగ్గవీటి సరళ పేర్కొన్నారు. 21వ తేదీన జరిగే బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి , కొత్తగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎ. ఇందిరా, ఎస్. లక్ష్మి పాల్గొన్నారు.

## పేదరికం, నిరుద్యోగ సమస్యలు

# పట్టించుకోని పాలకులు



**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 19 :** దేశంలో పేదరికం నిరుద్యోగ నిరుద్యోగం అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి అన్నారు. శనివారం పెనుబల్లి సిపిఎం మండల మహాసభ గాయం తిరుపతి రావు అధ్యక్షతన లంకపల్లి పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో షేక్ మహమ్మద్ నగర్ లో జరిగింది. . మహాసభ ప్రాంగణంలో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మామిళ్ళ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కామ్రేడ్ ఏచూరి ,చలమాల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ జమిలిఎన్నికల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు . బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు దాడులు జరిపిన వారిని మోడీ ప్రభుత్వం సమర్థిస్తోందన్నారు. ప్రజలపై పన్నుల భారం పెరిగి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎదురులేనికున్న కేంద్ర ప్రభుత్వానికి ఇండియా కూటమి ప్రజల న చైతన్యవంతులుగా చేసి మెజార్టీని తగ్గించగలిగిందన్నారు. తెలంగాణ ఆంధ్రాలో సైతం గత పాలకులు అధికారంలోకి వస్తామని కలలు కన్నా ప్రజల వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. ప్రజా ప్రజా సంఘాల ఐక్యవేదికగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగిన్నాడే పార్టీ బలపడుతుందన్నారు. అనేక దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం శు భపరిణామని. భవిష్యత్తు కమ్యూనిస్టు లేదన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్రావు, మోరంపూడి పాండురంగారావు పిలుపునిచ్చారు.సిపిఎం మండల కార్యదర్శిగ గాయం.పెనుబల్లి 9వ మండల మహాసభ సందర్భంగా రెండోసారి సిపిఎం మండల కార్యదర్శిగా గాయం తిరుపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 14 మందితో మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పార్టీ ఇచ్చిన అనేక కార్యక్రమాల్లో ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించడంలో తనదైన శైలిలో గాయం వ్యవహరించారు కార్యక్రమంలో. తన్నీరు కృష్ణార్జునరావ్ శీలం వెంకటేశ్వర రెడ్డి, అరివేపల్లి పల్లిజగన్మోహన్రావు మల్లూరు చంద్రశేఖర్ రామలింగేశ్వర రావు, మోహన్ రావు, కొత్త సత్యనారాయణ, సర్వేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు, నాగమణి , సత్యం, చలమాల నరసింహారావు, తడిక మల్ల చిరంజీవి పాల్గొన్నారు.

# ఇల్లందులో విలేకరిపై దాడి అమానుషం

- దాడిని ఖండించిన పాత్రికేయ సంఘాలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతి పత్రం అందజేత





**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి,:** ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి సుదర్శన్ పై దుండగులు మారణాయుధాలతో దాడి చేయడం అమానుషమని కొత్తగూడెం పాత్రికేయ సంఘాలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాలు పాత్రికేయులు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సుదర్శన్ పై దాడి జరిగిన కొన్ని గంటల్లోనే నిందితులను అరెస్టు చేయడం అందుకు ఎస్పీ చొరవ తీసుకున్నందుకు పాత్రికేయులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు మునుముందు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పాత్రికేయులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎవరైనా దాడి చేసే అవకాశాలు ఉన్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని పాత్రికేయులకు సూచించారు. ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్ ) 143 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, టి యు డబ్ల్యూ జె (ఐజేయు ) ఇమంది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎర్ర ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ సత్యానంద్, టి యు జె ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోనిశెట్టి రమేష్, నాయకులు దాసరి వెంకటేశ్వర్లు (డివి), చిన్న పత్రికల ప్రధాన కార్యదర్శి అబ్జల్ పఠాన్, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, సీమకుర్తి రామకృష్ణ, ఆదాబ్ హైదరాబాద్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్, మన తెలంగాణ జిల్లా స్టాఫర్ క్రాంతి కుమార్, వార్త సురేష్, ఆదాబ్ సింగరేణి ప్రతినిధి ఠాకూర్ సింగ్, డేవిడ్ జాన్సన్ బాబు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టు

# ఏరియా కమిటీ సభ్యులు



**చర్ల, కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి :** మావోయిస్టు పార్టీ చర్ల ఏరియాకు చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక దళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట శనివారం స్వచ్ఛందంగా లొంగిపోయారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. పొడియం మంగు, దేవేందర్, ఏసీఎం, ( తుమెల్ గ్రామం, పామేడు పిఎస్, బీజాపూర్ జిల్లా, చత్తీస్గడ్ రాష్ట్రం) మడిని అడిమే, అనూషి, ఏసీఎం, (కొరకట్ పాడు గ్రామం, చర్ల మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కుం సోమ, దళసభ్యుడు, ( గొల్లగుప్ప గ్రామం, ఎటపాక పిఎస్, ఎఎస్ఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్) లొంగిపోయారు. ఈ ముగ్గురు 2018-19 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ లో బీ కే ఎ ఎస్సార్ డివిజన్లోని చర్ల ప్లటూన్లో సాయుధ దళసభ్యులుగా చేరారు. అనంతరం పొడియం మంగు,మడివి అడిమ ఇద్దరూ ఏరియా కమిటీ సభ్యులుగా ప్రమోషన్ పొంది, పార్టీ చర్ల ప్లటూన్లో పనిచేస్తున్నారు.వీరి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రివార్డు ఉంది. జిల్లా పోలీసులు ఏర్పాటుచేసిన "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమంలో హాజరయిన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని వీరు లొంగిపోయారు.ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై ప్రజలలో ఆదరణ లేకపోవడం వల్ల, ఈ సిద్ధాంతాలు విజయం సాధించలేవనే నిర్ణయానికి వచ్చి, ప్రశాంత జీవనం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు . ఇతర రాష్ట్రాల నుండి జీవనం సాగించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయడానికి వచ్చే యువతీ యువకులను, వారి కుటుంబ సభ్యులను మావోయిస్టు పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. వారికి సహకరించని తమ పార్టీ సభ్యులను కూడా పోలీసు ఇన్ఫార్మర్ల నెపంతో అతి కిరాతకంగా హత్యలు చేస్తూ, వారి కుటుంబాలను నాశనం చేస్తున్నారు. వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వివక్ష, వేధింపులు తాళలేక వీరు ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు .లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్న తాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అండవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని ఎస్పీ వెల్లడించారు .

## మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం





**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 19 :** సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన 21 మంది విద్యార్థినీ, విద్యార్థులు నీట్ ద్వారా ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతిని అందించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లు పాల్గొన్నారు. నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం లో 10 మంది, కల్లూరు మండలం లో 8 మంది, పెనుబల్లి మండలం లో ఒకరు, వేంసూరు మండలం లో ఇద్దరూ నీట్ లో మెడికల్ సీట్లు సాధించారు. వీరందరినీ ఆషా స్వచ్ఛంద సంస్థ ఘనంగా సన్మానించింది.ఒక్కొక్క విద్యార్థికి రూ. 5,000 పుస్తకాలు, ఇతర ఖర్చు నిమిత్తం మొత్తం 21 మందికి రూ. 1,05,000 రూపాయలు అందించారు.ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు మాట్లాడుతూ ఎంతో కష్ట పడి చదువుకొని సత్తుపల్లి నియోజకవర్గ కీర్తి ప్రతిష్ట లు నిలబెట్టారన్నారు. కుటుంబ పెద్దలు ఆర్థిక, కష్ట, నష్టాలు అనుభవించి చదివించారన్నారు.ఆతల్లి తండ్రులకు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. నియోజకవర్గం లో విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, సంక్షేమం కోసం మా వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

## నష్ట పరిహారం అందజేత!

**పెనుబల్లి, నవభూమి, అక్టోబర్ 19 :** గత ఆగస్టు నెలలో సంభవించిన వరదల వలన వి ఎం బంజర్ జంగాల కాలనీకి చెందిన తూరపాటి అబ్బు స్వామి కి చెందిన కోళ్ల ఫారం లో కోడి పిల్లలు మృతి చెందటం జరిగింది. ఆర్థికంగా నష్టపోయిన అబ్బు స్వామి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వారు ఉన్నతదికారుల తో మాట్లాడి మృతి చెందిన కోళ్ల విషయంలో అబ్బు స్వామికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు . అందులో భాగంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం నుండి పదివేల రూపాయలు మంజూరు అయినవి.మంజూరైన చెక్కును ఈ రోజున సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అనుచరులైన మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య రాజబాబు, భూక్య పుల్లయ్య,మిద్దె వెంకటేశ్వరావు తదితరుల సమక్షంలో చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఇంత త్వరగా న్యాయం చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రగామయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కి తూరపాటి ఆబ్బు స్వామి కృతజ్ఞతలు తెలిపారు.



## 216 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 19 :** నియోజకవర్గం లోని 216 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అందజేశారు. సత్తుపల్లి పట్టణం లో 19 మందికి, సత్తుపల్లి మండలంలో 19 మందికి , వేంసూరు మండలంలో 23 మందికి, తల్లాడ మండలంలో 70 మందికి, పెనుబల్లి మండలంలో 21 మందికి, కల్లూరు మండలంలో 52 మందికి చెక్కులు గ్రామాల వారీగా పంపిణీ చేశారు. రూ. 61,26,000 రూపాయలు విలువ గల చెక్కులను 216 మంది లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాల వైద్యం కోసం చేసుకున్న ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందన్నారు. పేద వర్గాలకు బాసటగా నిలవడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాలు కంటే ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ప్రతి ఒక్కరి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముందుకు వెళ్లడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమన్నారు.డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు సమతుకంగా నడిపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలపాలన్నారు. అందరి ఆకాంక్షలను నెరవేర్చుటంలో ఆయన ముందుంటారు అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి మనస్సులో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిలిచి ఉంటారన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ,%దీజ% వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి , ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి నాగేంద్ర రెడ్డి , అసిస్టెంట్ ప్రోహిబిషన్,ఎక్సైజ్ అధికారి వేణుగోపాల్ రెడ్డి , ఎంపీడీఓ చిన్న నాగేశ్వరరావు, తాసిల్దార్ యోగేశ్వరరావు, సత్తుపల్లి పోలీస్ సీఐ కిరణ్ ,సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కౌన్సిలర్స్ తోట సుజల రాణి గణేష్, మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, కంటే నాగలక్ష్మి, ధూళిపాల రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, గాదే చెన్నకేశవరావు,ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన భూక్యా శారదాను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివారామకృష్ణ

**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 19 :**మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామానికి చెందిన రైతులు భూక్య శారద భూక్య దేవి తల్లి కూతుర్లకు ధరావత్ జీజా ధరావత్ సరోజా పిడుగుపాటుకు గురయ్యారు. శారద పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ హాస్పిటల్ నుండి కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు.ఈ సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ జీల్లా నాయకులు చావా శివారామకృష్ణ శారద పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వారీ వెంట యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్, బాదీతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.



### ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో

# విద్యార్థులకు బుక్స్ పంపిణీ

- ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐటీడీఏ పీఓ రాహుల్









**మణుగూరు అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి :**ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పాయం ని, ఐటీడీఏ పిఓ రాహుల్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థుల కొరకు అనేక రంగాలలో ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారని, విద్యార్థులు మెరుగైన విద్యను పొంది ఉద్యోగాలు సాధించి దేశానికి రాష్ట్రానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ ప్రాంతంలోనే చదువుకుని ఎమ్మెల్యే అయ్యానని, చదువుకునే సమయంలో ఎన్నో కష్టాలు, భాధలు చవి చూశానని, ఈ కాలేజీలు నా హయాంలో నేను తెచ్చినవని, ఈ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలను అభివృద్ధి చేసేందుకు జిల్లాకు మంచి కలక్టర్, మంచి పిఓ వచ్చారని, విద్యార్థులుగా మీరు సాధించాలనుకున్నది లక్ష్యంగా పెట్టుకోని ముందుకెళ్లాలని, విద్యార్థులు చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని, కాలేజీలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, తక్షణమే వాటిని నెరవేర్చేందుకు తాను కృషి చేస్తానని తెలియజేశారు. పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ పలు సమస్యలు పాలిటెక్నిక్ కాలేజీ హాల్ కి సైడు గోడ హాల్ కి ఫ్యాన్ లు, పాలిటెక్నిక్ కాలేజీకి సి సి రోడ్డు కోరగా తక్షణమే అధికారులతో మాట్లాడి నిర్మించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఏపిఒ డేవిడ్ రాజు, తాసిల్దార్ రాఘవరెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముణి నాయక్, నాగేశ్వరరావు చారి, ఎండిఓ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఎంపిక

- గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- ఇందిరమ్మ కమిటీలు రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయాలి
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్

**ములకలపల్లి అక్టోబర్ 19 నవభూమి :** ములకలపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు పార్టీ కార్యదర్శి వర్గ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల ఎంపిక రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామసభల ద్వారా పారిదర్శకంగా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఎంపిక జరుగుతుందని గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా ఎంపిక అధికార పార్టీ నాయకుల ఎంపిక చేస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు ఎంపిక లో అధికార పార్టీ నాయకుల ద్వారా ఎంపిక చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఎటువంటి రాజకీయ పార్టీల జోక్యం లేకుండా ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల నియామకం తర్వాత గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను గురించి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మహిళలు సంఘాలకు ప్రోత్సాహం కల్పించి సంఘాలను నిర్మాణాత్మక బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు మహిళల పై జరుగుతున్న దాడుల ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గౌరీ నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీ నరసయ్య, బైరు ప్రసాద్, రైతు సంఘం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# రైతులకు పూర్తి స్థాయిలో రుణాలు మాఫీ చేయాలి:సీపీఎం

**గార్ల, నవభూమి, అక్టోబర్ 19 :** రైతు లకు రెండు లక్షల లోపు రుణాల ను పూర్తి స్థాయిలో తక్షణమే మాఫీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల మంగపతిరావు భవనంలో ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన శనివారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రూపాయల రుణాలు పూర్తి స్థాయిలో మాఫీ కాకపోవడంతో రైతులు బ్యాంక్ లు,ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీలను అధికార పార్టీ నాయకులు ఏకపక్షంగా అధికారుల ప్రమేయం లేకుండానే వేస్తున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రత్తి, మిర్చి పంటలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం పరిశీలన జరిపి నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గార్ల ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగే సిపిఎం మండల మహాసభ ను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిపియం జిల్లా,మండల నాయకులు బి.హరి,జి.రాజారావు, కె.ఈశ్వర్ లింగం, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్,ఎ.సత్యవతి, యం.నాగమణి,టి.రమా,సిహెచ్.ఎల్లయ్య, బి.ఉపేందర్ రెడ్డి,బి.లోకేశ్వరావు, జి.శ్రీను,మౌలానా,సిహెచ్. మౌనిక,కై.బాబు, రామకృష్ణ,ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలు

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 19 :** నియోజకవర్గ పరిధిలోని వంద మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలంలో 25 మందికి , వేంసూరు మండలంలో 28 మందికి , పెనుబల్లిలో మండలం 24 మందికి, కల్లూరు మండలంలో 23 మందికి ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అందించారు. మొత్తం 100 మంది గీత కార్మికులుకు రాష్ట్ర ముఖ్య మంత్రి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆసిస్సులు తో కిట్లు అందించినట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పర్వత శిఖరాలను ఎక్కేందుకు ఉపయోగించే పరికరాల స్థాయిలో ఈ రక్షణ కిట్లు ఉంటాయన్నారు. గీత కార్మికులకు ఎటువంటి ప్రాణహాని ఉండదన్నారు. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది గీత వృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లోనూ ఈత కార్మికులు తాటి చెట్లను ఎక్కవలసి ఉంటుందన్నారు. అటువంటి సందర్భాల్లో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ రక్షణ కవచాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇటువంటి నిర్ణయం తీసుకున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్ ,బీసీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జ్యోతి , ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి , అసిస్టెంట్ ప్రోహిబిషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి , ఎంపీడీఒ చిన్న నాగేశ్వరరావు, తహసిల్దార్ యోగేశ్వరరావు, సత్తుపల్లి పోలీస్ సీఐ కిరణ్ ,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు ఏఎంసి చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## క్రీడలు శరీరానికి మానసిక

# ఉల్లాసాన్ని కలిగిస్తాయి

■ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు









**పాల్వంచ టౌన్ అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి:** క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసానిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. శనివారం మండల పరిధి లోని కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ తో పాల్గొన్న అయన ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ప్రకటించిడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి, ఎంతగానో దోహదపడతయన్నారు. విద్యతోపాటు, క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పై చదువులకు సీట్లు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఎటువంటి చిన్న ప్రమాదాలు కూడా జరగకుండా జాగ్రత్త వహిస్తూ, క్రీడలు పూర్తి చేసినందుకు అందరిని అభినందించారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి నగదు రూపంలో ప్రోత్సాహాలు ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం మారుమూల ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించాలంటే ఆటలు ముఖ్యమన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పిడి, పిఈటి లు, కోచ్ లు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా కృషి చేయాలన్నారు. ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి, అందులో నైపుణ్యత పొంది, గిరిజన విద్యా సంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం వినూత్న కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి డివిజన్ స్థాయి క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులను జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో ఎంపిక చేసామని, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాల నుంచి ఎనిమిది క్రీడాంశాలలో 800 మంది పాల్గొనగా 240 మంది రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వచ్చే నెలలో జరిగే స్టేట్ లెవెల్ క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, అన్ని ఈవెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఒలంపిక్ క్రీడలలో పాల్గొనే విధంగా అర్హత సాధించి, తల్లిదండ్రులకు, టీచర్లకు, ఐటీడీఏకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ ఈ ఆటలు పోటీలు నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ కృషి ఎంతో ఉందన్నారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, అనురాధ, చంద్రమోహన్, సత్యవతి, ఎస్ ఓ గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట నారాయణ, పాఠశాల హెచ్ఎం ఎల్ రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నెహ్రూ, సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, వెంకన్న, మోతీలాల్, ఎస్ రామారావు, రాంబాబు, ప్రత్యూష, శిరోమణి, నాగమణి, స్థానిక పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన

# మండల యుటిఎఫ్ కమిటీ

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 16 :** నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికై ఎర్రుపాలెం మండలంలోని పాఠశాలలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నూతన ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ తరపున బాధ్యులు స్వాగతం పలికి శుభాభినందనలు తెలిపారు. నూతన ఉపాధ్యాయులకు కావాల్సిన జాయినింగ్ పత్రాలను పూర్తిచేసి వారికి సహాయ సహకారాలు అందించి వారిని వివిధ పాఠశాలల్లో జాయిన్ చేయడం జరిగింది. అలాగే వారిని వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు పరిచయం చేసి వారికి విధి విధానాలనుతెలిపారు. యుటిఎఫ్ ఉపాధ్యాయు లుగావిద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మంచి విద్యాబోధన చేయాలని తెలియజేశారు. ఉపాధ్యాయ నియామకంలో వివిధ విషయాలను తెలియజేసి వారికి సహాయాన్ని యుటిఎఫ్ నాయకులు అందించారు. ఈ కార్య క్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శి నాగూర్ వలి,అనుమోలు కోటేశ్వర రావు,బండారు నాగరాజు, కంచర్ల శ్రీనివాసరావు,లంక నాగేశ్వరరావు,రాజేష్,కే శ్రీనివాసరావు,బొప్పిళ్ళ పాటి రమేష్,డివి శ్రీను,బి రాజారావు,కే శ్రీనివాస రావు,బాలమురళీకృష్ణకరుణ,శశిధర్, సైదారావు,వెంకటేశ్వరరావు,పాండు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా రాష్ట్ర మహాసభల జయప్రదానికి విస్తృత ప్రచారం

### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఐద్వా నాయకులు



**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ.మహాసభలు 21వ నుంచి మూడు రోజులపాటు కొత్తగూడెంలో జరుగుతున్నాయి. మహాసభలు జయప్రదానికి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గోడ రాతలు, పెద్దపెద్ద హోల్డింగ్ల ఏర్పాటు, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ, ప్రభాతభేరీల నిర్వహణ, గ్రామస్థాయిలో జనరల్ బాడీ సమావేశాల నిర్వహణ తదితరరూపాల్లో విస్తృత ప్రచారాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మహాసభల ఏర్పాట్లను ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం నాయకులు అన్నవరపు కనకయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఎ.జె రమేష్, కె.బ్రహ్మాచారి, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీను, భూక్య రమేష్ తదితరులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభ స్థలాన్ని, మహాసభ ప్రతినిధుల హాల్(కొత్తగూడెంక్లబ్), వసతుల ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మహాసభలకు 600 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల వసతి, సౌకర్యాలను సమకూర్చే విధంగా ఐద్వా కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకుల సమన్వయంతోటి ఏర్పాట్లు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.

# సింగరేణి డైరక్టర్ ప్రాజెక్ట్స్, ప్లానింగ్, పాతో

### ఆస్ట్రేలియా మైనింగ్ టెక్నాలజీ కంపెనీల సభ్యుల భేటీ

**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి :** సింగరేణి ప్రధాన కార్యాలయం లో శనివారం బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర మైనింగ్ టెక్నాలజీ కంపనీల సభ్యుల బృందం సంస్థ డైరక్టర్ (పిపి), పా జి.వేంకటేశ్వర రెడ్డి, సంబంధిత జనరల్ మేనేజర్లతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ముందుగా జిఎం(సిపిపి) ఏ.మనోహర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. డైరక్టర్ (పిపి) పా జి.వేంకటేశ్వర రెడ్డి బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆస్ట్రేలియా దేశ న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర మైనింగ్ టెక్నాలజీ కంపనీల బృందం సభ్యులు తమ తమ కంపనీల మైనింగ్, రక్షణ, సాంకేతిక టెక్నాలజీ మరియు యంత్రాల గురించి మరియు బొగ్గు ఉత్పత్తి లో వాటి పని తీరు గురించి వివరించారు. ఈ సమావేశం లో జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఈఎం) ఓసిపి డివిఎస్ సూర్యనారాయణ రాజు, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఈఎం) యూజి మైన్స్ వై.రఘు రామి రెడ్డి, జిఎం(ఐటి) రామ్ కుమార్ రావు పాల్గొన్నారు.



# దిశ సమావేశంలో పాల్గొన్న ఎంపీ బలరాం నాయక్









**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి ప్రతినిది,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ కమిటీ) సమావేశం శనివారం ఐడిఓసి కార్యాలయం మీటింగ్ హాల్ లో నిర్వహించారు. సమావేశంలో (దిశా) చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మాలోత్ రాందాస్, జారే ఆదినారాయణ, దిశ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని అభివృద్ధి పథకాలపై అధికారులతో సమీక్ష జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మామునూరు విద్యుత్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన గణేష్

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 19 :** మండల పరిధిలోని మామునూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈగా గణేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన ఆర్ శ్రీనివాసరావు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో గణేష్ మామునూరు సబ్ స్టేషన్ ఏఈగా గణేష్ బాధ్యతలు చేపట్టారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎర్రంశెట్టి రాజేష్,ఆకుల శ్రీనివాసరావు,పెరుమాళ్ళ వెంకటరమణారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్



**మణుగూరు అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి :** మండలంలోని రామానుజవరం నుండి గొల్లకొత్తూరు, పగిడేరు, సాంబాయిగూడెం నుండి పగిడేరు గ్రామాలను కలిపే వాగులపై హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు కోటి యాభై లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మండల ప్రజల తరపున మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకొని పని చేయడమే ఎమ్మెల్యే నైజం అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి మణుగూరు మండలం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అంతర్గత రహదారులు, కలవర్టులు శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయని వాటి మరమ్మతులకు, నూతన నిర్మాణాలకు ప్రత్యేకించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులకు నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో 10 నెలలుగా ప్రజలు నేరుగా వారి కష్ట సుఖాలను చెప్పుకొని ప్రశాంతంగా ప్రజల సమస్యలను తీర్చుకుంటున్నారని ఆయన అన్నారు. గత పాలకుల హాయంలో ప్రజలు ఎమ్మెల్యేను కలవాలంటేన వేచి చూడాల్సిన అవసరం ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో స్వేచ్ఛగా ప్రజలు ఎమ్మెల్యే వద్దకు వచ్చి వారి సమస్యలను నేరుగా చెప్పుకోవడం అనేక సమస్యలతో వస్తున్న ప్రజలకు భరోసాగా ఎమ్మెల్యే నిలుస్తున్నారని ఇది ఎమ్మెల్యే పాయం గొప్పతనమని కొనియాడారు. ప్రజా పాలనలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

# రెజీనా స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి :** పట్టణ పరిధిలోని రెజీనా స్కూల్ లో యాజమాన్యం హిందూ మతానికి చెందిన విద్యార్థులపై స్కూల్ వ్యవహరిస్తున్న తీరుపై బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల విద్యాధికారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలోని రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులు ముఖ్యంగా హిందూ మతానికి చెందిన విద్యార్థులు వారి సాంప్రదాయం ప్రకారం నమ్ముకున్న దైవానికి ప్రతి రోజు ఉదయందండం పెట్టుకొని, నుదుటిన కుంకుమ లేక విభూది పెట్టుకునే సాంప్రదాయం ఉందని అన్నారు. కానీ రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న హిందూ సాంప్రదాయం పాటించే విద్యార్థులు బొట్టు లేక విభూది పెట్టుకొని వెళ్ళితే స్కూల్ ప్రిన్సిపాల్ నుదుట ఉన్న బొట్టు, విభూదిని బలవంతంగా తుడిచి వేస్తూ హిందూ దేవుళ్ళ గురించి చులకనగా మాట్లాడుతున్నారని అన్నారు. అంతే కాకుండా హిందూ మతానికి చెందిన విద్యార్థులతో బలవంతగా రోజు ఉదయం సాయంత్రం క్రైస్తవ మతానికి చెందిన ప్రార్ధన చేయిస్తున్నారని తెలిపారు. వేలల్లో స్కూల్ ఫీజ్ లు తీసుకోని విద్య చెప్పే రెజీనా స్కూల్ యాజమాన్యం ఒక వర్గం కు చెందిన విద్యార్థులను మతమార్పిడి చెయ్యడానికి చూస్తున్నారని, కనుక ఈ విషయం పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నరేష్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, మోర్చ మండల అధ్యక్షులు దాసరి రమేష్, నవీన్ రెడ్డి, శ్రీధర్,శ్రీను, సత్యం, రవి లు పాల్గొన్నారు



## స్త్రీ శక్తి పౌండేషన్ ఆధ్వర్యంలో

### ఆదివాసి పేదలకు బెడ్ షీట్స్, దుస్తుల పంపిణీ







**పాల్వంచ అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని దంతెల బోర పంచాయతీ పరిధిలో గల ఎర్రబోరు గ్రామంలో నివసిస్తున్న ఆదివాసి పేద గిరిజనులు సుమారు 30 కుటుంబాల వారికి స్త్రీ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్ లు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు అనిత మాట్లాడుతూ ఎర్ర బోరు గ్రామంలో ఆదివాసీ పేదలకు స్త్రీ శక్తి ఫౌండేషన్ ద్వారా దుప్పట్లు మహిళలకు దుస్తులు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ పంచడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు అనిత, ఉమా, ప్రియా, పావని, నర్సింహారాజు (బాబీ), సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, అంగన్వాడీ టీచర్ పద్మ, గ్రామ పెద్దలు సురేష్, విరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీలో ప్రవేశాలను సద్వినియోగం చేసుకోండి

### ఎంపిడిఓ

**జూలూరుపాడు,అక్టోబర్ 18 (నవభూమి ప్రతినిధి)** :తెలంగాణ ప్రభుత్వము ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి భారత్,నైపుణ్య తెలంగాణ థీమ్ తో యువతలో శిక్షణ నైపుణ్యాలను,ఉపాధి అవకాశాలను పెంపొందిచడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సాంకేతిక శిక్షణకు జరుగుతున్న ప్రవేశాలకు కొత్తగూడెం,మణుగూరు ప్రభుత్వ ఐ టి ఐ లలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏ టీ సీ) లో 2024 ు 25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖా స్తులు కోరుతున్నారు.అర్హులైన అభ్యర్థులు పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి)లలో ప్రవేశాల కు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి సామాజిక మాధ్యమాల వేదిక గా ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు కు గడువు వుందని తెలపారు.కోర్సులు 1) మ్యానుఫ్యాక్షరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్,2) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్షరింగ్ 3) అడ్వాన్స్ టూల్ 4) బేసిక్ డిజైన్ 5)అడ్వాన్స్ సి ఎన్ సి మేషినింగ్ టెక్నీషియన్ 6) మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికిల్ తదితర కోర్సులు అందుబాటులో వున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనది.సంబంధిత ధ్రువ పత్రాలతో వచ్చి నేరుగా అడ్మిషన్ పొందవచ్చునని సంప్రదించ వలసిన నెంబర్ కొత్తగూడెం ఐటిఐ 8106226944 మణుగూరు ఐటిఐ: 9440206990.

## పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, బలరాం నాయక్‌లను

### సత్కరించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి:** దిశ సమావేశానికి పాల్వంచకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్ లను డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశ సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన వీరికి కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి వారిని శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, గిడ్ల పరంజ్యోతి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, శనగా రామచందర్, ఎర్రం శెట్టి మధుసూదన్ రావు, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు సకల సౌకర్యాలు

**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి జిల్లా బ్యూరో :** పాత కొత్తగూడెంలో ప్రభుత్వ ప్రత్యేక పథకంలో భాగంగా నిర్వహించబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయా కారణాలచే బడి మానేసిన విద్యార్థులు, వీధి బాలురు, తగు ఆసరా లేని వారు చదువుతున్నారు. ఇటీవలే జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ పాఠశాలను సందర్శించి ప్రత్యేక వసతులకై శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు అవసరమయ్యే ప్రాథమిక వస్తువులు రాత పుస్తకాలను వెంటనే తెప్పించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించడంతో పాఠశాలకు అన్ని సమకూరుతున్నాయి. కలెక్టర్ సూచన మేర, నేడు ప్రతి విద్యార్థికి ఒక ప్లేటు, గ్లాసు, మూడు దుప్పట్లు, ఒక దిండు, రెండు దిండు కవర్లు, ఒక కార్పెట్ చొప్పున, నేడు మండల విద్యాశాఖాధికారి ప్రభు దయాల్ అందించారు. కలెక్టర్ ప్రత్యేకంగా ఇస్తున్న ఈ వస్తువులను చక్కగా వాడుకుంటూ చదువుకోవాలని, స్వయంకృషితో ఉన్నత స్థాయిని సాధించాలని, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలానే సిబ్బంది యావత్తు విద్యార్థుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులంతా ముక్తకంఠంతో కలెక్టర్ కి వందనములు తెలిపారు.



## ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం సేకరించాలి

### రైతులు ప్రభుత్వ మద్ధతు ధర పొందేలా చూడాలి: రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి దాన్యం సేకరించి, ప్రభుత్వ మద్దతు ధర పొందేలా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా ఎనిమిది మండలాల్లో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు నియమితులైన సెంటర్ ఇంచార్జ్ లకు డీసీఎంఎస్ కార్యాలయంలో అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ 2024 - 25 ఖరీఫ్ సీజన్ కు గాను వరి ఏ గ్రేడ్ రకానికి రూ.2,350 సాధారణ రకానికి రూ.2,300 ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ లు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే ధాన్యం కొనుగోలు చేసి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం వద్దనే ఇంచార్జ్ లు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎం ఎస్ బిజినెస్ మేనేజర్ కె సందీప్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ పి రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంక్షేమమే పరమావధి కావాలి

### ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్

**కొత్తగూడెం అక్టోబర్ 19 నవభూమి జిల్లా బ్యూరో:** ఇటీవల ఒక ప్రైవేటు పాఠశాలలో చోటు చేసుకున్న సంఘటన దృష్ట్యా శనివారం కొత్తగూడెం మండలంలో గల సకల ప్రైవేటు పాఠశాలల బాధ్యులతో మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభుదయాల్ సమావేశాన్ని నిర్వహించి, పాఠశాల నిర్వహణ - విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల గూర్చి వివరించారు. విద్యారంగంలో కీలక స్థానం విద్యార్థిదే కావున సకల విద్యార్థుల పట్ల దృష్టి సారిస్తూ విద్యార్థుల్లో విద్యతో పాటు క్రమశిక్షణ విలువలను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయ సిబ్బంది అంతా అంకితభావంతో విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేసేలా కౌన్సిలింగ్ నిర్వహించలని, ఏ విధంగాను విద్యార్థులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల్లో విలువలు పెంపొందించేలా సకల చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల రికార్డులు సక్రమంగా నిర్వహించి భద్రపరచాలని సూచించారు. విద్యా సంస్థల్లో విద్యార్దే కీలకం కావున విద్యార్థి సంక్షేమం గూర్చి సకల చర్యలు తీసుకోవాలని సూచించారు.



# బచ్చోడు తండాలో పిడుగు పడి స్పృహ కోల్పోయిన మహిళ రైతులు





**తిరుమలాయపాలెం నవభూమి, అక్టోబర్ 19 :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామంలో శనివారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా మహిళా రైతులు పనిచేస్తుండగా పిడుగు పాటుతో తల్లి కూతుర్లు స్పృహ కోల్పోయారు బచ్చోడు తండాలో మిర్చి తోటలో పని చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులు రావడంతో కొంతసేపటికే పెద్ద శబ్దాలతో పిడుగుపడి బచ్చోడు తండా కు చెందిన భూక్య. శారద వయసు 35 సంవత్సరాలు. కూతురు భూక్య. దేవి వయసు 19సంవత్సరాలు. ధరావత్ జీజ. 50 సంవత్సరాలు అక్కడికక్కడే స్పృహ తప్పి కింద పడిపోయారు గమనించిన గ్రామస్థులు బాధితులకు ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత వైద్య సేవ నిమిత్తం ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కోలుకున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు.

# జూలురుపాడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్‌పి



**జూలురుపాడు,అక్టోబర్ 18 (నవభూమి ప్రతినిధి) :** వార్షిక తనిఖీ లో భాగంగా కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి తనిఖీ చేసి సంతృప్తి వెలిబుచ్చారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని,అంకితభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు.సిబ్బందికి ఏదైనా ఆరోగ్య సమస్యలు గాని,ఇతర సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేసినారు.

# గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలి

**రఘునాథపాలెం-నవభూమి :** గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు అభ్యర్థులు ఖమ్మంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం మెయిన్స్ పరీక్షల్లో ఉన్న లోపాలను సవరించడంతోపాటు మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ హైదరాబాద్ అశోక్‌నగర్‌లో మూడు రోజులుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీచార్జి చేయడం సరికాదన్నారు. జీవో నంబర్ 29ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

# ముత్యాల కవచ అలంకారంతో స్వామివారు అమ్మవార్లు భక్తులకు దర్శనం



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 19 :** తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు,అమ్మవార్లు శని వారం ముత్యాల కవచ అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జామున నుండి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతా లతో సర్వంగాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. శనివారం కావడంతో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించు కుని తమ




మొక్కులుతీర్చుకున్నారు.మహిళా భక్తులుపొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత అన్న దానం నిర్వహించారు. అలివేలుమంగా,పద్మావతి అమ్మవార్లతో స్వామి వారికి నిత్యకళ్యాణం అర్చకులు కురవి సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. జమలాపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. తెలంగాణ ప్రాంతాల నుండి ఆలయానికి రావడానికి బస్సు సౌకర్యాలు లేక భక్తులు పలు ఇబ్బందులకు గురయ్యారు.ఖమ్మం, మధిర డిపోల నుండి జమలాపురం ఆలయానికి శనివారం అయినా బస్సులు నడపాలని భక్తులు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో జగన్మోహన రావు,సూపర్నెంట్ కె విజయ కుమారి,వేద పండితులు విజయ్ కృష్ణ, అనంత శయనాచార్యులు, అర్చకులుమురళీ మోహన శర్మ,రాజీవ్ శర్మ,సుదర్శన శాస్త్రి,వెంకటరమణ,రఘు రామకృష్ణ శాస్త్రి,చక్రధర్, రామకృష్ణ శాస్త్రి సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మలి విడతలోనూ శఠగోపం

**అశ్వారావ్‌పేట-నవభూమి :** అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు కట్ట గత జూలైలో కురిసిన అధిక వర్షాలకు కొట్టుకుపోయింది. ఆయకట్టు రైతులను తీవ్రంగా నష్టపరిచింది. వరదలకు ఆయకట్టు పొలాలపై ఇసుక మేటలు వేయడంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం పరిహారం అందించేందుకు నిర్ణయించింది. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని వ్యవసాయాధికారులను ఆదేశించింది. అయితే, వరద బాధిత రైతులను గుర్తించడంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారు. కనీసం భూమి కూడా లేని రైతులను, ఇతర రాష్ట్రాల రైతుల్లోని రైతులను ఎంపిక చేసి పరిహారం మంజూరు చేశారు. అసలైన బాధిత రైతులను విస్మరించారు. ఒకే కుటుంబంలో 15 మందికి అసలు భూమి లేకున్నా అధికారులు పరిహారం చెల్లించడం గమనార్హం. ఇదే పరిస్థితి గుమ్మడవల్లి పంచాయతీలోనే ఎక్కువగా జరిగింది. పంట నష్టపోయిన బాధిత రైతుల గోడును అధికారులు పట్టించుకోలేదు. ఈ విషయంపై కొందరు రైతులు ‘నమస్తే తెలంగాణ’కు సమాచారం అందించడంతో సెప్టెంబర్ 8న ‘అర్హులకు మొండిచేయి’ శీర్షికన కథనాన్ని ప్రచురించింది. పరిహారం పక్కదారి పట్టిన విషయం వెనుక రాజకీయ సిఫార్సులు ఉన్నట్లు ఆరోపణలొచ్చాయి. ‘నమస్తే’ కథనంపై కలెక్టర్ స్పందించి.. అర్హులైన రైతుల జాబితా పంపించాలని ఆదేశించారు. అయినా అర్హులను గుర్తించలేదు.

# మెరికల్లా తీర్చిదిద్దేది టీచర్లే



**ఖమ్మం-నవభూమి :** చదువుల్లో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించి.. వారిని మెరికల్లా తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడేనని, వారు విధులు సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే మరింత మంది విద్యార్థులు ప్రయోజకులవుతారని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులతో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖాముఖిలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాలతో సమానమని, మన తల్లిదండ్రులు కూడా అవే పాఠశాలల్లో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. డీఎస్సీ కోసం ఎంతో కష్టపడి చదివి ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారని, ఇది మీకు మొదటి అడుగు మాత్రమేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఎక్కువగా చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో ఉన్నత స్థాయికి చేరేలా చూడాలన్నారు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారని, వారంతా ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారన్నారు. విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతంపై దృష్టి పెట్టామన్నారు. నా చిన్నతనంలో 7వ తరగతి వరకు బ్యాక్ బెంచ్ స్టూడెంట్‌గా ఉన్నానని, అప్పుడు విజయలక్ష్మీ టీచర్ పెట్టిన శ్రద్ధతో నేడు కలెక్టర్‌గా ఉన్నానని తెలిపారు. జెడ్పీ సీఈవో దీక్షా రైనా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని, వారి కారణంగానే మనమంతా ఈ స్థాయిలో ఉన్నామని గుర్తు చేశారు. డీఈవో సోమశేఖర శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో 516 మందిని డీఎస్సీ-2024 ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిందని, ఇందులో 481 మంది విధుల్లో చేరారన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు, ఆర్ఎంవో రాజశేఖర్, ఏఎంవో రవి, హెచ్ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆదాయమిచ్చే పంట ‘మునగ’

**భద్రాద్రి కొత్తగూడెం-నవభూమి :** అధిక ఆదాయాన్నిచ్చే మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఆ దిశగా వారికి అవగాహన కల్పించాలని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ వ్యవసాయాధికారులకు సూచించారు. మొరింగ ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్, చేపలు, పుట్టగొడుగుల పెంపకంపై అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందనతో కలిసి ఐడీవోసీ నుంచి జిల్లాలోని నర్సరీల యజమానులు, వ్యవసాయ అకారులతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని రైతులు వేసవిలో వ్యవసాయ భూములు ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని, దీని ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. మునగ ఆకు పొడికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. మొదటి విడతలో జనవరి నెలలో పది వేల ఎకరాల్లో రైతులు మునగ సాగు చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇరిగేషన్ శాఖ పరిధిలో చాలా ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, వాటిలో వెదురు మొక్కలు నాటాలని ఆదేశించారు. సాగునీటి కాల్వలకు ఇరువైపులా జామాయిల్, వెదురు, సుబాబుల్ మొక్కలు నాటాలన్నారు. అలాగే పుట్టగొడుగులు, చేపల పెంపకం ఎక్కువగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజోల్ల సాగు నీటి లభ్యతపై ఆధారపడి ఉంటుందని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యత ఆధారంగా సాగు చేయాలని సూచించారు. డీపీవో చంద్రమౌళి, అదనపు డీఆర్డీవో రవి, డీఏవో బాబూరావు, జిల్లా ఇండస్ట్రియల్ మేనేజర్ పృథ్వీ, స్త్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

